# వ్రాయడం

జనమంచి కామేశ్వరరావుగారు

అమ్మా! నువ్వు నాన్న ఎన్నో పుస్తకాలు వ్రాస్తారంటావు; కాని ఏమిటే! ఆయన వ్రాసింది ఒక్కపిసరైనా నాకర్థంకాదు?

పోసి! ఆయన సాయంకాలమంతా కూర్చుని నీకేవో చదివి వినిపిస్తున్నారు గదా! నిజంగా చెప్పు నీకేమైనా అర్థమయిందేమో!?

అమ్మా! నువ్వు మాకెంచక్కని కథల్చెప్పగలవుగదా! నాకాశ్చర్యం వేస్తుంది నాన్నెందుకల్లా వ్రాయగూడదు? చెప్పు.

అయితే నాన్నకెప్పుడూ వాళ్లమ్మ కథలుచెప్పలేదేమిటే!—రాక్షసుల గురించి, దేవతలగురించి, రాజకుమార్తెలగురించిని.

లేకపోతే, ఆయన విన్నవన్నీ మరచిపోయినారా ఏమిటే?

తరచు ఆయనస్నానానికి ఆలస్యంగాలేస్తే నువ్వోల్లివందసార్లు కేకెయ్యాలి. పైగా ఆయనకోసం వంటచల్లారిపోకుండా పొయ్యిదగ్గరపెట్టుంచుకుకూర్చుంటావు. కాని ఆయన అల్లాగేవ్రాసుకుంటూ నీమాటేమరుస్తారు.

ఓహో! చూస్తూంటే నాన్నకస్తమానమూ పుస్తకాలు వ్రాయడమే ఆటలాడుంది.

నేనెప్పుడైనా నాన్న గదిలోకి ఆడుకోడానికివెళ్లే నువ్వు నావెనకాలేవచ్చి "ఒరేయ్! అల్లరిబాజా! ఇల్లారా"అని పిలుస్తావు.

నేను పిసరంత గొల్లుచేయడం సరి, నువ్వు "నాన్నపనిచేసుకుంటున్నారు. కనబడుతోందా?" అంటావు.

ఏమిటే? నాన్నకూవేళాకోళం! బాగానేవుంది.'అస్తమానం అదేవ్రాయడం వ్రాయడం? నేనొకసారి నాన్నకలమేనా పెన్సిలేనా తీసుకొని నాన్నపుస్తకంమీద ఆయన వ్రాసినట్టే అఆ, ఇఈ, ఉఊ—లు వ్రాస్తే నామీదనీకంత కోపమెందుకే? అమ్మా! నాన్నకూర్చుని వ్రాసుకుంటూంటే నువ్వొక్కమాటేనా అడవు.

నాన్న అల్లాకూర్చుని బొత్తులుకొద్దీ కాగితాలు పాడుచేస్తూంటే అమ్మా! నువ్వుచూడనట్టే ఊరుకుంటావేమే!

నేనుగనక ఒక్కకాగితం పడవచేసుకుందామని తీస్తేసరి నువ్వు "అరేయ్! అబ్బాయీ నువ్వు నన్నెంత వేగిస్తున్నావురా! ఎందుకుతీశావురా! ఆకాగితం" అంటావు. నాన్నఅల్లాకూర్చుని కాగితంతరువాత కాగితం తీసికొని రెండువైపులా నల్లగాపిచ్చిగీతలుపెట్టి పాడుచేస్తూన్నా నువ్వేకిమ్మనవు. —రవీంద్రుడు.